MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 337 | శనివారం 25 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం బీమా

## ప్రమాదంలో మృతి చెందితే రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం

## దుబాయ్‌లో ప్రారంభించిన సీఎం చంద్రబాబు




**(అంకుశం ప్రతినిధి, దుబాయ్, అక్టోబర్ 25):**

ప్రవాసాంధ్రుల సంక్షేమం అభివద్ధి, భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎన్ఆర్టి సొసైటీ ద్వారా ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని అందిస్తోంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ లో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా విదేశాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు లబ్ధి పొందవచ్చు. ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థుల కొరకు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వల్ల మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు వెళ్లిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.

# జాయింట్ కలెక్టర్ పదవి రద్దు!




- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లకు విధులు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ
- అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి.
- అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ల పోస్టును మారుస్తూ నిర్ణయం తీసుకుంది. జాయింట్ కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లకు విధులు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో వీరు విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం విధులు - మిగతా3లో

## ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష..

# తెలంగాణలో ఎస్ఐఆర్

**హైదరాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాలను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారులుతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, ముఖ్యంగా టేబుల్ టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆయన - మిగతా3లో




## తరుముకొస్తున్న 'మొంథా' తుఫాన్

- రేపటి నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు
- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



## స్మార్ట్ ఫోన్లు వాడకంతో

# పిల్లల్లో దృష్టి లోపాలు

- లోపాలను చిన్నతనంలోనే గుర్తిస్తే నివారించొచ్చు
- నేటి బాలలే రేపటి పౌరులు.. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది
- సానా సతీష్ బాబు ఫౌండేషన్ -ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు
- సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం: సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 25)**

సానా సతీష్ బాబు ఫౌండేషన్ – ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కంటివైద్య పరీక్షలు, కళ్ళజోళ్లు పంపిణీలో కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏలూరు ఆర్ఆర్ పేట ఈదర సుబ్బమ్మాదేవి నగర పాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సానా సతీష్ బాబు ఫౌండేషన్ %-% ఏలూరు టీమ్ ఆధ్వర్యంలో 'చిన్నారి నేత్రాలు %-% సంరక్షణ' సేవాకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే - మిగతా2లో





# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శ లు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్టో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది.ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం



చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మల్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహా ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయి అక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

# రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

**మహబూబ్ నగర్ :** రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందా మంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసు కొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది. ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం



సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా

# కవితపై భూ కబ్జా ఆరోపణలు

**రంగారెడ్డి :** ఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత, ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఎఆఖఒ కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్య మంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడి పించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూబదిలీ జరిగిందని , దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. ఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా.. వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు.

## స్మార్ట్ ఫోన్ల వాడకంతో పిల్లల్లో దృష్టి లోపాలు

-మొదటిపేజీ తరువాయి

బడేటి రాధాకష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి, విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పిల్లల్లో దష్టి దోషాలను చిన్నతనంలోనే గుర్తిస్తే వెంటనే నివారించవచ్చని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ ఇంటిలోనూ స్మార్ట్ ఫోన్ల వాడకం ఎక్కువైందని, ఇంట్లో చిన్నపిల్లలకు వారి తల్లితండ్రులు స్మార్ట్ ఫోన్లు అందుబాటులో ఉంచడంతో వాటితో పిల్లలు ఎక్కువసేపు గడుపుతున్నారని, దీనివల్ల వారిలో దష్టి దోషాలు వచ్చే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారి ఆరోగ్య పరిరక్షణ తల్లితండ్రులు బాధ్యతన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్లోని అనారోగ్య లక్షణాలను చిన్నతనంలోనే గుర్తించి, చికిత్స అందిస్తే వాటిని నివారించి వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించిన వారవుతారన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యనతను ఇస్తున్నదని , ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్యపరిస్థితి, వారి అవసరాలు, తదితరాలను తెలుసుకుని వాటిని కల్పించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, గార్డెనింగు, పరిసరాలు పరిశుభ్రత, వంటి పాఠ్యేతర కార్యకలాపాలు పట్ల ఆసక్తి కలిగించాలన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్, పొట్టి శ్రీరాములు, ఈదర సుబ్బమ్మ దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి, మంత్రి కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి రాధాకష్ణయ్య (చంటి) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ, నగరపాలక కో%-% ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివ ప్రసాదు, ఏపి యాదవ కార్పొరేషన్ డైరెక్టరు పెనుబోయిన మహేష్ కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.ఏ.యస్.రామ్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ %-% ఏలూరు టీమ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తరుముకొస్తున్న 'మొంథా' తుఫాన్

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 25):** రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష.. తెలంగాణలో ఎస్ఐఆర్

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుందని, అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల మరియు ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా

-మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు. మంత్రి పదవి లేనందున తనకు అధికారికంగా సంతకం చేసే అవకాశం లేక అమరవీరుల కుటుంబాలకు పరిహారం విషయంలో న్యాయం చేయలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాల్లో కొందరికి మాత్రమే ప్రభుత్వం నుంచి డబ్బు అందిందని, మిగతా కుటుంబాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు అంతర్గత వేదికలపై ఈ విషయాన్ని తాను చాలాసార్లు లేవనెత్తానని, మిగతా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరానని తెలిపారు. ఈ విషయంలో తాను తగినంత పోరాటం చేయలేదని, అమరవీరుల కుటుంబాలకు డబ్బులు అందేవరకూ పోరాడాల్సిందని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెబుతున్నానని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ప్రతీ అమరవీరుల కుటుంబానికీ రూ.కోటి చొప్పున అందజేయాలని రేవంత్ రెడ్డి సర్కారును కవిత డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం సాక్షిగా పన్నెండు వందల అమరవీరుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఈ ప్రభుత్వం నుంచి ఇప్పిస్తానని, లేదంటే ప్రభుత్వాన్ని మార్చైనా సరే ఇప్పిస్తానని కల్వకుంట్ల కవిత ప్రమాణం చేశారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..

రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన

## తుఫాను వలన కురుస్తున్న భారీ వర్షాలకు

# తడిచిన వరి దుబ్బులను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

- పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుంది- ఎమ్మెల్యే నల్లమిల్లి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 25:** ఈసందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత మూడు,నాలుగు రోజులుగా అకాల వర్షాలు పకృతి వైపరీత్యం, తుఫాన్ సంభవించిన నేపథ్యంలో నాలుగు రోజులుగా ఎడతెరగని వానలు కురవడం జరుగుతుంది ఆ నేపథ్యంలో వరుస తుఫాన్లు రాష్ట్రాన్ని చుట్టుముట్టిన పరిస్థితి. బే ఆఫ్ బెంగాల్లో తుఫాను రావటం దానివల్ల రైతాంగం పంట చేతికొచ్చిన సమయంలో బిక్కవోలు మండలంలో అయితే ఒక 20 రోజుల్లో పంట చేతికి వచ్చే పరిస్థితి ఉంది, అదే విధంగా పెదపూడి మండలం కూడా 10 రోజుల్లోనే పంట చేతికొచ్చే పరిస్థితి ఉంది ఇటువంటి పరిస్థితుల్లో ఈ అకాల వర్షాల వల్ల పంట పొలాలు నేలకొరగడం జరిగింది. ఇప్పుడు బిక్కవోలులో పరిశీలించడం జరిగింది, నిన్నటి రోజు రైతాంగం ఇక్కడ ఉన్న స్థానిక కూటమి నాయకుల దృష్టికి తీసుకురావడం, వారు వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు గాని స్పందించి సర్వే చేయడం కూడా జరిగింది.రెవిన్యూ సర్వే మండలంలో 3,690 ఎకరాలు నష్టం జరిగినట్లుగా గుర్తించారు మొత్తంగా 15 వేల ఎకరాలు పంట పొలాలు ఉంటే ఇప్పటికి 3,690 ఎకరాల రైతులు పంట నష్టం వచ్చినట్లుగా అంచనా వచ్చింది, కానీ రైతులు ఇంకా ఎక్కువ ఉంటుందని చెబుతున్నారు. ఈ రెండు రోజులు కూడా వీళ్ళు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలన చేసి రాబోయే మూడు రోజులు 27,28,29 తారీఖులలో కూడా పెద్ద ఎత్తున తుఫాను ఉన్నదని వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తా ఉంది. అది వస్తే పకృతిని ఎదుర్కోవడం ఒక ఎత్తు అయితే పంటలకు ఏ విధమైన నష్టం జరిగిందనేది వాళ్ళని ఆదుకోవడం మరింత ప్రభుత్వ స్థాయిలో చేయవలసిన పని దానిని తప్పనిసరిగా చేయడం జరుగుతుంది.

ఇవాళ కలెక్టర్ ఉదయమే అధికారులు అందరితో సంప్రదించి జిల్లాలో ఏ పరిస్థితి ఎక్కడ ఎలా ఉందనేది కూడా సమాచారం తీసుకుని దానిపైన ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఇక్కడ ఏ.డి గాని, అదే విధంగా కాకినాడ జిల్లాలో ఉన్న పెదపూడి మండలం ఉన్న రైతులకు, ఏ ఒక రైతుకి అన్యాయం జరగకుండా పూర్తి స్థాయిలో చేసి ఎంత నష్టపోతున్నారు రైతాంగం అనేది ఒక అంచనా కి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారి దృష్టికీ తీసుకెళ్లి రైతుకు న్యాయం జరిగే విధంగా నష్ట పరిహారం వచ్చే విధంగా తప్పనిసరిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ఇవాళ కూటమి ప్రభుత్వం ముందుండి ఇవాళ ఎటువంటి విపత్తు జరిగిన కూడా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుంది దానికి ఉదాహరణ ఇటీవల జరిగిన కొమరిపాలెం సంఘటన అంతా చూసారు దానికి ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందనేది అందురూ చూశారు. అలాగే చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి తప్పనిసరిగా రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రైతులందరికీ సంపూర్ణమైన హామీ ఇస్తూ, ఇవాళ ఈ మూడు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది, క్షణం క్షణం భయానక వాతావరణంతో రైతులు కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా రైతులకు భరోసాగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

వ్యవసాయ శాఖ అధికారులకు కానీ రైతాంగానికి కానీ తెలియ చెప్పేది ఈ సంవత్సర పంటలు బ్రహ్మాండంగా వున్నాయి అనీ అటువంటి పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు సంభవించిన్నప్పుడు కానీ,దురదృష్టకరమైన సంఘటన అయినా కానీ దానిని ఎదుర్కోవడం అనేది దానికి సంబంధిత సహాయం అందించడంలో ముందుగా ఉంటాదని ఈ సందర్భంగా తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, గ్రామ కూటమి నాయకులు,రైతులు,అధికారులు పాల్గొన్నారు.

## బత్తలపల్లి మండలంలో పత్యాపురం - పత్యాపురం తండా

# బిటి రోడ్డును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.

- స్వతంత్రం తర్వాత పత్యాపురం తండాకు తొలి రహదారి - మంత్రి చేతులమీదుగా ప్రారంభం
- గ్రామీణాభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- గ్రామీణాభివృద్ధి మా ధ్యేయం - సత్యకుమార్ యాదవ్
- అభివృద్ధి అనేది హామీ కాదు - ఆచరణలో చేసి చూపిస్తున్నాం - మంత్రి సత్యకుమార్





**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 25:** ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ,.... స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం గ్రామం మరియు పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం నాకు ఆనందంగా ఉంది. ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, ?85.00 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడింది. పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేది. ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉంది, అని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5లోగా ప్రధానమంత్రి

# ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పూర్తి చేయాలి






- హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే
- ఇళ్లు నిర్మించుకోని వారికి పట్టాలు రద్దు అంశంపై చర్చ

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 25:** స్వంత స్థలము కలిగివుండి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దీనిపై తహసీల్దార్లు వేగంగా స్పందించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గృహ నిర్మాణ శాఖ పి.డిలు, ఈ.ఈలు డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన%-% బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం, ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తైనవి, ఇంకా పనులు జరుగుతున్నవి.. అసలు ఇళ్లే నిర్మించుకోని వారు ఎంత మంది ఉన్నారు వంటి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుతం హౌసింగ్ విభాగంలో సర్వే జరుగుతున్న విషయంపై ప్రధానంగా చర్చించారు. ఇందులో తహసీల్దార్ల నుంచి పొజిషన్ సర్టిఫికెట్ ఆలస్యమవుతోందని కొందరు అధికారులు చెప్పారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. ఆన్ లైన్ లో సర్టిఫికెట్ త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. సర్వే విషయంలో సచివాలయ సిబ్బంది వేగంగా పని చేసేలా ఎంపీడీఓలు, రెవెన్యూ, హౌసింగ్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నవంబర్ 5వ తేదీ లోగా సర్వే పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకున్నా.. ఇప్పటి వరకు ఇళ్లు నిర్మించుకోని వారి వివరాల గురించి ఆరా తీశారు. ఈ పట్టాలు రద్దైతే కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉంటుందని..ఈ అంశంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇళ్ల నిర్మాణాలకు రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తున్నారని.. ఇది ఏమాత్రం సరిపోవడం లేదన్న అభిప్రాయం లబ్ధిదారుల్లో ఉందన్నారు. ఈ మొత్తాన్ని పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకము క్రింద అర్హులైన లబ్ధిదారులు ఆవాస్ ప్లస్ 2024 మొబైల్ యాప్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై తగిన ప్రచారం జరగాలన్నారు. ఆ దిశగా అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

## 'మంథా' ద్రోణి ప్రభావంతో

## జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశంలి

- అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు పాటించి నష్ట నివారణను చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్
ఏ శ్యాంప్రసాద్ గారు

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, అక్టోబర్ 25** బంగాళాఖాతంలో అల్పపీడనం 'మంథా' ద్రోణి ప్రభావంతో.. విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ సూచించిందని.. రానున్న నాలుగు రోజులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ లోని తన చాంబర్ నుంచి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం 'మంథా' ద్రోణి వల్ల కురిసే వర్షాల విపత్తు నిర్వహణ పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు, ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న నాలుగు రోజులు ఎంతో కీలకం అన్నారు. 'మంథా' ద్రోణి వల్ల జిల్లాలో మోస్తరు నుంచి విస్తారంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖలలో ఉద్యోగులు అందరూ అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా డివిజన్, మండల, గ్రామ స్థాయి రెవెన్యూ శాఖ అధికారులందరినీ అప్రమత్తంగా ఉండాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహ తీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ఎక్కడ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణ వసు ఆస్తి నష్టం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పై నుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లకు అవగాహన కల్పించేలన్నారు. ఇందుకు పశుసంవర్ధక, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లా స్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించి వాటిని గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి పడే ప్రదేశాలను గుర్తించి, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇసుక బస్తాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా చెట్లు స్తంభాలు నేలకొరిగితే వెంటనే వాటిని తొలగించేలా మండల గ్రామ స్థాయిలో జెసిబి ఓనర్ల ఫోన్ నెంబర్లను సేకరించి వారు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఎస్ఎన్ఎల్ ఎయిర్టెల్, వోడాఫోన్ జియో తదితర సెల్లులార్ నెట్వర్క్ వారితో కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ నిర్వహించి.. వర్షాలు కురుస్తున్న సమయంలో నెట్వర్క్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. డిఐపిఆర్ఓ, పుట్టపర్తి.

## పరిశ్రమలు పెట్టండి...ప్రోత్సహిస్తాం

- యువతకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- భూమి పూజ చేసిన మంత్రి సవిత
- పరిశ్రమల ఏర్పాటుకు 21 రోజుల్లోనే అన్ని అనుమతులు
- ఎంఎస్ఎంఈ పార్కులతో పారిశ్రామికీకరణ, యువతకు ఉపాధి






**అంకుశం ప్రతినిధిపెనుకొండ/శ్రీ సత్యసాయి, అక్టోబర్ 25:** ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని, యువత తమ సొంతూర్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం బొక్సంపల్లి గ్రామం సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులో రూ.7 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి సవిత శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లడానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దేశ విదేశాలకు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. ఇందుకు ఉదాహరణ విశాఖలో రూ.లక్షా 33 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందమేనన్నారు. కేవలం పెద్ద పరిశ్రమల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సైతం ప్రోత్సాహిస్తున్నారన్నారు.

**రండి...పరిశ్రమలు పెట్టండి...**

యువత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సకాలంలో అనుమతులిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తోందన్నారు. పెనుకొండలో 68 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి విడతగా 20 ఎకరాల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయల కల్పనకు రూ.7 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 21 రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులో పెట్టుబడిదారులకు ప్రభుత్వం భూములు కేటాయిస్తుందన్నారు. తమకు కేటాయించిన స్థలాల్లో రెండేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో పారిశ్రామికీకరణతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.